ప్రైమరీ
కడప-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 23 ఫిబ్రవరి 2026


## రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి

బద్వేలు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



కడప జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా బద్వేల్ అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకు ప్రత్యేక కౌన్సెలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బద్వేల్ అర్బన్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ పాత నేరస్థులు, రౌడీ షీటర్లు తమ ప్రవర్తన మార్చుకుని సామాన్యుల వలే సత్ప్రవర్తనతో జీవించాలని సూచించారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసినా లేదా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి రౌడీ షీటర్ కదలికలను పోలీసులు నిరంతరం గమనిస్తున్నారని, ప్రతి 15 రోజులకు ఒకసారి వారి రికార్డులను సమీక్షిస్తున్నామని తెలిపారు. నేర మార్గం వీడకుండా కొనసాగితే పీడీ యాక్ట్ వంటి కఠిన నిబంధనల కింద చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.బద్వేల్ పట్టణంలో వీధి స్థాయి అల్లర్లు, వేధింపులు మరి యు అసాంఘిక శక్తుల ఉనికిని ఏమాత్రం సహించబోమని, ప్రజల భద్రతే పోలీసుల ప్రథమ కర్తవ్య మని ఇన్స్పెక్టర్ రామకృష్ణ పేర్కొన్నారు.

## ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

### జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి

మదనపల్లె క్రైమ్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త.



అన్నమయ్య జిల్లాలో నేటి నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోనవ్వకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లావ్యాప్తంగా పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుందని, ప్రజలు గుంపులుగా చేరడం నిషిద్ధమని స్పష్టం చేశారు. పరీక్షలు జరిగే సమయంలో కేంద్రాలకు సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్లు తప్పనిసరిగా మూసివేయాలన్నారు. ఈ నిబంధనను అతిక్రమించే యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించామన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని విద్యాసంస్థలకు సూచించినట్లు తెలిపారు. మాస్ కాపీయింగ్ వంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. తప్పు చేసే వారికి సహకరించే వారిపై కూడా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే లోపలికి అనుమతించాలని సిబ్బందికి ఆదేశాలిచ్చారు. పరీక్షల కు హాజరయ్యే విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

# ధరలు లేక చతికిలపడ్డ టమోటా రైతాంగం

### దిగుబడి తక్కువున్నా పెరగని ధరలు... విలవిలలాడుతున్న టమోటా రైతులు

మదనపల్లె, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :

గత నెల రోజులుగా టమోటా ధరలు దారుణంగా తగ్గడంతో టమోటా రైతులు విలవిలలాడుతున్నారు. దిగుబడి తక్కువున్నా ధరలు మాత్రం పెరగకపోవడంతో టమోటా రైతులు తీవ్రంగా నష్టాలు చవిచూస్తున్నారు. అన్నమయ్య జిల్లాలోని మదనపల్లె, తంబళ్లపల్లె, పీలేరు, పుంగనూరు, రాయచోటి నియోజకవర్గాల్లో టమోటా పంటను రైతులు ఏడాది పొడవునా జీవనాధార పంటగా సాగు చేస్తారు. జిల్లాలో సుమారు 14వేల ఎకరాల్లో టమోటా సాగు అయినట్లు వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. ప్రతి రైతు టమోటాను రబీ, ఖరీఫ్ సీజన్‌లో సాగు చేయడం ఆనవాయితీగా వస్తోంది. టమోటా వ్యాపారా లావాదేవీలకు మదనపల్లె మార్కెట్‌యార్డు రాష్ట్రంలోనే పేరు పొందింది. సాధారణంగా సీజన్‌లో మార్కెట్‌కు 600 మెట్రిక్ టన్నులనుంచి 900మెట్రిక్ టన్నుల వరకు టమోటాలు రావడం జరుగుతోంది. అలాంటిది నెల రోజులుగా టమోటాలు మదనపల్లె మార్కెట్‌కు 50నుంచి 100మెట్రిల్ టన్నుల లోపు టమోటాలను రైతులు తీసుకొస్తున్నారు. ఆదివారం మదనపల్లె టమోటా మార్కెట్‌యార్డుల పదికేజీల టమోటా బాక్స్ మొదటిరకం రూ.140నుంచి 150ల వరకు ధరలు పలికాయి. రెండవ రకం రూ.100నుంచి 110ల వరకు ధరలు పలికాయి. ఈ ధరలతో రైతులకు సాగు చేసిన పెట్టుబడి కూడా చేతికి అందకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఎకరా టమోటా సాగు చేయాలంటూ రూ.1.50లక్షల నుంచి 2లక్షల వరకు ఖర్చు వస్తుంది. ప్రధానంగా ఎకరాలో డ్రిప్ ద్వారా, ఎరువులు, మేలురకం టమోటా పండించేందుకు రైతులు భారీగా ఖర్చు చేస్తున్నారు. ధరలు లేకపోవడం వల్ల పెట్టుబడి కూడా చేతికి రావడం లేదని ఆవేదన చెందుతున్నారు. రైతులకు గిట్టుబాట ధర కల్పించడంలో ప్రభుత్వం కూడా విఫలం చెందిందంటూ రైతులు బహిరంగంగా చెబుతున్నారు. గతంలో ఇదే మదనపల్లె మార్కెట్‌యార్డులో కిలో టమోటా రూ.50నుంచి 100ల వరకు ధరలు పలికిన దాఖలాలు ఉన్నాయి. అప్పటి ధరలు నియంత్రణకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అయితే ధరలు లేనప్పుడు రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోలేదంటూ పలువురు ఆవేదన చెందుతున్నారు. అరకొరగా సాగు చేసి టమోటాకు కూడా ధరలు లేక కొందరు రైతులు పొలాల్లోనే వదిలివేస్తున్నారు. పశువుల మేతగా కూడా టమోటాలు తింటున్నాయి. గతంలో మదనపల్లె మార్కెట్‌యార్డు నుంచి తమిళనాడు, ఒడిస్సా, కర్నాటక, కేరళ, మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాలతో పాటు ప్రధాన నగరాలకు ఎగుమతి చేస్తారు. వందలాది మంది వ్యాపారులు, వేలాది మంది కూలీలు టమోటా వ్యాపారలావాదేవీలతో జీవనం పొందుతారు. బయట ప్రాంతాల్లో టమోటాకు గిట్టుబాటు ధర లేకపోవడం వల్లే ధరలు తగ్గాయని వ్యాపారస్తులు చెబుతున్నారు.



మార్కెట్‌కు వచ్చిన టమోటాలు

## నెత్తురోడుతున్న రాయచోటి సుండుపల్లె రోడ్డు..

సుండుపల్లి, ఫిబ్రవరి 22,ప్రభాతవార్త :



రాయచోటి - సుండుపల్లె రోడ్డు మార్గంలో అనుంపల్లి దగ్గర ప్రమాదం చోటు చేసుకుంది. స్థానికుల సమాచారం ప్రకారం, రాయచోటికి చెందిన బొలెరో టెంపో సుండుపల్లె నుండి రాయచోటి వెళుతున్న సమయంలో రాయచోటి నుండి సుండుపల్లెకు మోటార్ సైకిల్ పై వస్తున్న సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే రాయచోటి సమీపంలోని బండపల్లె మాదిగపల్లికి చెందిన విశ్వనాథ (40) వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు. రాయచోటి కి చెందిన షేక్ షా (27) నాగూర్ (25) ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వారు వృత్తి రీత్యా సుండుపల్లెకు వెళుతున్న సమయంలో బొలెరో టెంపో అతివేగంగా వచ్చి ఢీకొట్టినట్లు స్థానికులు తెలిపారు. గాయపడిన వారిని రాయచోటి ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## అనారోగ్యంతో మృతి చెందిన సీఐ జాన్సన్ బాబు కుటుంబానికి 2002 బ్యాచ్ 8 లక్షలు ఆర్థిక సహాయం

ముద్దనూరు, ఫిబ్రవరి, 22, ప్రభాతవార్త :





ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 2002 బ్యాచ్ సీఐ జాన్సన్ బాబూరావు గత సంవత్సరం అక్టోబర్ 6, 2025న అనారోగ్య కారణంగా మృతి చెందారు. ఆయన అకాల మరణం పోలీస్ వర్గాల్లో తీవ్ర విషాదాన్ని కలిగించింది. జాన్సన్ బాబు కర్నూలు జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వర్తించి,అదనంగా ఐదు సంవత్సరాలు సీబీఐ సంస్థలో డిప్యూటేషన్‌పై విధులు నిర్వహించి ఉన్నతాధికారుల ప్రశంసలు పొందారు అని కొనియాడారు. ఆదివారం మండలంలోని సిఎస్ఐ చర్చి ఆవరణలో 2002 బ్యాచ్‌కు చెందిన తోటి సీ ఐ. జాన్సన్ కుటుంబ సభ్యులకు సురక్ష సేవా సంఘం ద్వారా ఎనిమిది లక్షల రూపాయలు అందజేశారు. ముద్దనూరు సీఐ నగేష్ బాబు ఆధ్వర్యంలో సహచరులు చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, ఆయన సమాధి వద్ద పూలమాలలు వేసి రెండు నిమిషాల మౌనం పాటించారు. మాట్లాడుతూ సమాజంలో తోటి మిత్రులు, కుటుంబ సభ్యులు, ఎవరు ఎలా ఉంటే నాకేంటి అనే భావనలో ఉన్న ఈ రోజుల్లో విధి నిర్వహణలో తమతో పాటు పనిచేసిన సహచరుడి కుటుంబానికి 2002 బ్యాచ్ పోలీస్ అధికారులు చేసిన సహాయం పై సర్వత్ర ప్రశంసల జల్లులు కురిపించారు. భవిష్యత్తులో సీఐ కుటుంబ సభ్యులు జాన్సన్ భార్య మంజూష జాన్సన్ అమ్మ మరియమ్మాలకు అండదండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ముద్దనూరు సీఐ ఎస్. నగేష్ బాబు, కడప పట్టణ సీఐ ఉజ్జిని సదాశివయ్య, చిన్న చౌక్ సీఐ. ఓబులేష్ యాదవ్, వేంపల్లి సీఐ టి. నర్సింహులు, కొండాపూర్ సీఐ పి. రాజా, మున్నూరు సీఐ ఎస్. లింగప్ప, డీటీఆర్సీ కడప సీఐ ఎస్. మహమ్మద్ బాబా, కడప రైల్వే సీఐ. సుధాకర్ రెడ్డి, తెలంగాణ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ.లు శ్యామల వెంకటేష్, అవ్వారి నరసింహ స్వామి, నార్కోటిక్స్ సీఐ.పార రాజు మరియు సురక్ష సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కిక్కర గోపీ శంకర్ యాదవ్ పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరులో భారీ చోరీ

### - 35 తులాలు బంగారు, 40 తులాలు వెండి అపహరణ - క్లూస్ టీం డాగ్ స్క్వాడ్‌తో పోలీసులు తనిఖీలు





ప్రొద్దుటూరు క్రైం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరులోని తిమ్మయ్య కాలనీలో శనివారం అర్ధరాత్రి భారీ చోరీ జరిగింది. పోలీసుల వివరాల మేరకు బాలిరెడ్డి ముద్దనూరు మండలం పెనికలపాడు గ్రామానికి చెందిన వ్యక్తి. ఈయన గత 5 సంవత్సరాలుగా ప్రొద్దుటూరులోని తిమ్మయ్యకాలనీలో నివాసం ఉంటున్నాడు. శనివారం సాయంత్రం తమ స్వగ్రామమైన పెనికలపాడులో పుట్టెంట్రుకల కార్యక్రమానికి కుటుంబ సభ్యులతో ఇంటికి తాళం వేసి బయలుదేరి వెళ్లాడు. ఇతను బేకరీ వస్తువుల తయారీకి రా మెటీరియల్ సరఫరా చేస్తుండేవాడు. ఈ నేపథ్యంలో శనివారం రాత్రి ఇంటి తాళాలు పగలగొట్టి ఇంట్లోని 35 తులాలు బంగారు, 40 తులాలు వెండి వస్తువులు చోరీ జరిగింది . అయితే నగదు చోరీకి గురికాకపోవడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏఎస్పీ విభూకృష్ణ ఆధ్వర్యంలో వన్, త్రీ టౌన్ సీఐలు, ఎస్సైలు అక్కడికి చేరుకొని క్లూస్ టీం ద్వారా వేలిముద్రలు పరిశీలించారు. ఓ యువకుడు రాత్రి 7.30 గంటల సమయంలో ఇద్దరు వ్యక్తులు పల్సర్ బైక్‌లో అక్కడ ఉండడం గమనించినట్లు పోలీసులకు తెలిపాడు. పోలీసులు ఆ ప్రాంతంలో సీసీ పుటేజీ పూర్తి స్థాయిలో పరిశీలించారు. ఈ మధ్య కాలంలో ప్రొద్దుటూరులో దొంగతనాలు ఎక్కువవుతున్నాయని ప్రజలకు భద్రత కరవైందని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఇంటి నుంచి ఎవరైనా వెళ్లేటప్పుడు పోలీసులకు సమాచారం తెలిపితే రక్షణ కల్పిస్తామని చెబుతున్నా ప్రజలు దాన్ని పట్టించుకోకపోవడంతోనే ఇలాంటి చోరీలు జరుగుతున్నాయని పోలీసులు తెలుపుతున్నారు.

## మహిళల భద్రతపై సూచనలు

పులివెందుల, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :



పులివెందులలో మహిళల భద్రత పై అర్బన్ సీఐ సీతారామిరెడ్డి ఆదివారం అవగాహన కార్యక్రమం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో దొంగతనాలు, సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో మహిళలు అప్రమత్తంగా ఉండాలన్నారు. దొంగలు కొత్త పద్ధతులను అవలంబిస్తూ అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకుంటున్నారని తెలిపారు. ముఖ్యంగా మహిళలు బంగారం ధరించి ఒంటరిగా బయటకు వెళ్లడం, ఇంట్లో బంగారం ఉంచి వేరే ఊర్లకు వెళ్లడం, రాత్రిపూట తాళాలు వేయకుండా నిర్లక్ష్యంగా ఉండడం వంటి చర్యలు దొంగతనాలకు కారణమవుతున్నాయని హెచ్చరించారు.ప్రయాణాల సమయంలో మరింత జాగ్రత్తగా ఉండాలని, విలువైన ఆభరణాలను బ్యాంకు లాకర్లలో భద్రపరచాలని సూచించారు. ఎక్కడికైనా వెళ్లే ముందు సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వడం మంచిదని చెప్పారు. అలాగే సైబర్ నేరాల విషయంలో మహిళలు అప్రమత్తంగా ఉండాలని, తెలియని వ్యక్తుల కాల్స్, సందేశాలు, లింకులు నమ్మరాదని సూచించారు. కొత్త వ్యక్తులపై వెంటనే విశ్వాసం పెట్టకుండా, ఏదైనా అనుమానం కలిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ అవగాహన కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొని మహిళలకు భద్రతా సూచనలు వివరించారు.బస్ స్టాప్ కేంద్రాల వద్ద ,బస్‌లలో భద్రత పై పలు సూచనలు చేశారు. మహిళల భద్రత కోసం పోలీస్ శాఖ ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని సీఐ సీతారాం రెడ్డి స్పష్టం చేశారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ



బద్వేలు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

బద్వేల్ నియోజకవర్గంలో ప్రజలకు అండగా నిలుస్తూ, అత్యవసర వైద్య సహాయం అవసరమైన పలువురు లబ్ధిదారులకు మాజీ శాసన సభ్యురాలు విజయమ్మ ఆదివారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. మొత్తం రూ. 25,88,098/ విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా విజయమ్మ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ పథకం ద్వారా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న అనేక కుటుంబాలకు ప్రాణాధారమైన సహాయం అందుతోందని తెలిపారు. ముఖ్యంగా ఖరీదైన వైద్య చికిత్సలు అవసరమైన సమయంలో ఈ సహాయనిధి లబ్ధిదారులకు ఊరట కలిగిస్తోందని, బద్వేల్ నియోజకవర్గంలోనూ ఈ పథకం ద్వారా ఎంతోమంది ప్రయోజనం పొందడం ఆనందకరమని హర్షం వ్యక్తం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందనే నమ్మకాన్ని ఈ సహాయనిధి మరింత బలపరుస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి కొనసాగుతుందని ఆమె స్పష్టం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారంలో తాము ఎప్పటికీ ముందుండి సేవలందిస్తామని తెలిపారు.

## రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

- పప్పుధాన్యాలకు మద్దతు ధరలు
- ఎ.పీ. మార్క్‌ఫెడ్ ద్వారా నాఫెడ్ ఆధ్వర్యంలో కొనుగోలు
- శనగ, కంది, మినుము, పెసలకు కేంద్రం నిర్ణయించిన ఎంఎస్పీ అమలు
- మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్



పులివెందుల, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందని, పప్పుధాన్యాల రైతులకు ప్రభుత్వం ఊరటనిచ్చే నిర్ణయం తీసుకుందనీ ఎ.పీ. మార్క్‌ఫెడ్ ద్వారా నాఫెడ్ ఆధ్వర్యంలో శనగ, కంది, మినుము, పెస పంటలను కనీస మద్దతు ధర ప్రకారం కొనుగోలు చేయనున్నట్లు పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్ అన్నారు. ఆదివారం పులివెందుల మార్కెట్ యార్డ్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన మీడియా సమావే శంలో మార్కెట్ కమిటీ సభ్యులతో కలిసి ఆయన మాట్లాడుతూ మార్కెట్‌లో ధరలు పడిపోవడం వల్ల నష్టాలు చవిచూస్తున్న రైతులకు ఉపశమనం కలిగించేందుకు నియోజక వర్గ ఇన్చార్జి బీటెక్ రవి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చన్నాయుడు దృష్టికి తీసుకెళ్లి చేసిన కృషితో కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరల ప్రకారం శనగకు రూ.5875, మినుములకు రూ.7800, కందికి రూ.8000, పెసలకు రూ.8768 ప్రతీ క్వింటాల్‌కు చెల్లించి కొనుగోలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. రైతులు తమ పంటలను అన్ని మండలాల్లోని వ్యవసాయ శాఖ వద్ద ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించు కోవచ్చని తెలిపారు.పంటలను విక్రయించాలనుకునే రైతులు ముందుగా ఈ క్రాప్ పోర్టల్‌లో నమోదు చేసుకున్న వారికే అవకాశం ఉంటుందన్నారు. రైతులకు టోకెన్ జారీ చేసి కొనుగోలు తేదీ కేటాయిస్తారు. నిర్ణీత రోజున రైతులు తమ పంటను కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలనీ, పంటల కొనుగోలు సమయంలో ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలనీ శనగలో గరిష్ట తేమ శాతం 14 కంది, మినుము, పెస పంటలలో తేమ శాతం 12 లోపే ఉండాలన్నారు. దెబ్బతిన్న గింజలు, రంగు మారిన గింజలు వంటి అంశాలపై కూడా పరిమితులు ఉంటాయి అని నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న పంటలనే కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. కొనుగోలు పూర్తైన అనంతరం రైతుల బ్యాంకు ఖాతాల్లోనే నేరుగా చెల్లింపులు జమ చేయడం జరుగుతుందని మధ్యవర్తుల జోక్యం లేకుండా పారదర్శకంగా కొనుగోలు జరుగుతుందని తెలిపారు. దీంతో రైతులకు సరైన ధర అందడంతో పాటు ఆర్థిక భద్రత కలుగుతుందని పేర్కొన్నారు.రైతులు పంటలను శుభ్రపరచి, తేమ తగ్గించి కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం చేపట్టిన ఈ కొనుగోలు చర్య రైతులకు భరోసానిచ్చే దిశగా ముఖ్యమైన అడుగు అన్నారు. పప్పుధాన్యాల సాగును ప్రోత్సహించడంతో పాటు రైతుల ఆదాయాన్ని స్థిరీకరించడంలో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సింహాద్రిపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ రామ సురారెడ్డి, పులివెందుల మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చంద్ర వర్ధన్ రెడ్డి, తొండూరు మండలం జనరల్ సెక్రటరీ గన్వింద్ర రెడ్డి,గంగాధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అశ్వ వాహనంపై పారువేటకు ఊరేగింపుగా బయలుదేరిన స్వామి అమ్మవార్లు



రాయచోటి ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

అశ్వ వాహనంపై పారువేటకు ఊరింపుగా బయలుదేరి వస్తుశ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల సమయంలో భాగంగా స్వామివారు అమ్మవారితో కలిసి, క్షేత్ర స్థాయి పరిధిలోని అడవికి వేటకు వెళ్ళే అపురూపమైన ఉత్సవ ఘట్టం ప్రారంభంలో స్వామి అమ్మవార్లకు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ అశ్వ వాహన రథోత్సవం భగవంతుడు ప్రకృతితో మమేకమవుతూ, తన భక్తులను రక్షించడానికి మరియు దుష్టశిక్షణ చేయడానికి వెళ్ళే ప్రతీకగా జరుపుకునే వేడుపారు వేట అంటే అర్థం: పారువేట అంటే రాజసం ఉట్టిపడేలా సాగే వేట ఉత్సవం.ముఖ్య ఉద్దేశం: ఇది స్వామివారు భక్తులపై ఉన్న అనుగ్రహంతో, తన ఉగ్రరూపాన్ని కాసేపు పక్కన పెట్టి, భక్తులకు దగ్గరగా వస్తూ వారితో జరుపుకునే ఉత్సవంగా భక్తులు భావిస్తారు. శివుని ఉగ్రరూపమైన వీరభద్రుడు మరియు భద్రకాళి అమ్మవారు ప్రత్యేక వాహనాలపై, రథోత్సవంగా ఊరేగింపుగా వేట కోసం బయలుదేరుతారు. ఇది భగవంతుని శౌర్య పరాక్రమాలను, ప్రకృతితో ఆయనకు ఉన్న అనుబంధాన్ని తెలియజేస్తుంది. ఈ వేడుకను చూడటం వల్ల కష్టాలు తొలగి, సర్వ అభీష్టాలు నెరవేరుతాయని భక్తుల విశ్వాసం. స్వామి అమ్మవార్ల రథోత్సవం రాయచోటి పట్టణంలోని అన్ని పురవీధులలో ఊరేగింపుగా పోయి రాయచోటి పట్టణంలోని రవి హాల్ సమీపంలో ఉన్న పారా మండపమునకు చేరుకొనే సమయంలో అక్కడ ఉన్న స్వామివారి భక్తుడు వై. రవీంద్రారెడ్డి భక్తులకు లెమన్ రైస్ ను స్వామి అమ్మవార్ల ప్రసాదంగా పంచిపెట్టాడు.తిరిగి స్వామి అమ్మవార్లు అన్నమయ్య జిల్లా ఎస్పీ కునుబిల్లి ఆదేశాను సారం, డి.ఎస్.పి.ఆర్ కృష్ణమోహన్ పర్యవేక్షణలో, పోలీసుల భారీ బందోబస్తు మధ్య వీరభద్ర స్వామి ఆలయానికి చేరుకున్నా రు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మనోజ్ కుమార్, ఆలయ ఈవో రమణా రెడ్డి, తహసిల్దార్ నరసింహా కుమార్, అర్బన్ సీఐ చలపతి, రూరల్ సి ఐ,పోలీసు సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది కర్ణాటక తమిళనాడు మహారాష్ట్ర, కడప అన్నమయ్య జిల్లాల భక్తులు ఉత్సవంలో విరివిగా పాల్గొన్నారు.



## ఉయ్యాలవాడ నరసింహారెడ్డి తొలి స్వాతంత్ర్య సమరయోధుడు..

వేంపల్లె ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

రేనాటి వీరుడు స్వర్గీయ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి భారత దేశంలోనే ఆంగ్లేయుల మీద పోరాటం ప్రారంభించిన తొలి స్వాతంత్ర సమరయోధుడని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు.ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 179వ వర్ధంతిని కాంగ్రెస్ నాయకులు ఆదివారం కడప జిల్లా వేంపల్లె లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ క్రీస్తుశకం 1857లో ప్రథమ భారత స్వాతంత్ర సంగ్రామం జరగగా అంతకు పది సంవత్సరాల ముందే 1847లోనే నరసింహారెడ్డి ఆంగ్లేయుల దుష్ట పాలనపై తిరుగుబాటు చేసి వీరమరణం పొందాడన్నారు. ఈ సంఘటన బట్టి నరసింహారెడ్డి ఆంగ్లేయులకు సింహ స్వప్నంగా ఉండేవాడని స్పష్టమవుతోందని తులసి రెడ్డి అన్నారు. నరసింహారెడ్డి వర్ధంతి కార్యక్రమంలో తులసిరెడ్డి సతీమణి నర్రెడ్డి అలివేలమ్మ, కాంగ్రెస్ నాయకులు రామకృష్ణ, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, బండారు వెంకటేశు, బద్రీనాథ్, ,వినయ్, రవి, రామయ్య తదితరులు పాల్గొన్నారు.



## బస్సు, ఎద్దుల బండి ఢీ, ఒకరికి గాయాలు

దువ్వూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:

మండల పరిధిలోని చింతకుంట గ్రామం వద్ద కడప కర్నూలు జాతీయ రహదారిపై ఎద్దుల బండి, ప్రైవేట్ బస్సు ఢీ కొనగా ముని రామయ్య అనే వ్యక్తికి గాయాలు అయ్యాయి. చింతకుంట గ్రామం నుండి తన పొలం వద్దకు వెళుతుండగా జాతీయ రహదారిపై ప్రైవేటు బస్సు ఢీకొంది. దీంతో బండిలో ప్రయాణిస్తున్న ముని రామయ్యకు గాయాలు కాగా, రెండు ఎద్దులు గాయపడ్డాయి. అలాగే బండి ఎందుకు పనికిరాకుండా పోయినట్టు బాధిత రైతు పేర్కొన్నాడు. సంఘటన స్థలాన్ని దువ్వూరు ఎస్ఐ ధనుంజయుడు పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## చౌడేశ్వరీ దేవీ ఆశీస్సులు ప్రజలందరికీ అందాలి

### వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి



రాయచోటి ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

చౌడేశ్వరీ దేవీ ఆశీస్సులు ప్రజలందరికీ అందాలని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు. రాయచోటి మండల పరిధిలోని దిగువ అబ్బవరం గ్రామం సుండుపల్లె రహదారి మార్గం టిడ్కో ఇళ్ల సమీపంలో నూతనంగా విగ్రహ ప్రతిష్ఠ ఆయిన చౌడేశ్వరీ దేవీ ఆలయంలో ఆదివారం శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమ నిర్వాహకులు ఆయనకు ఆత్మీయ స్వాగతం పలికి వారిచేత పూజా కార్యక్రమాలు నిర్వహింపచేసి,తీర్థ ప్రసాదాలు అందించి దుస్సాలువతో సత్కరించారు. చౌడేశ్వరిదేవీ ఆశీస్సులతో వర్షాలు సంవృద్ధిగా కురిసి పంటలు పండి రైతులు, ప్రజలు సుభిక్షంగా ఉండాలని శ్రీకాంత్‌రెడ్డి ఆకాంక్షించారు. వైఎస్ఆర్‌సిపి మండల ఉపాధ్యక్షడు తిరుపాల్‌నాయుడు, వెంకట్రామిరెడ్డి, వెంకటరెడ్డి, వాసుదేవరెడ్డి, శివారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి,రెడ్డెయ్య తదితరులు పాల్గొన్నారు.

## రక్షణ కోసం తీసిన కరెంటు... రైతునే బలిగొంది..

సుండుపల్లె, ఫిబ్రవరి 22,ప్రభాతవార్త :

వేరుశనగ పంట రక్షణలో భాగంగా తీసిన విద్యుత్ తీగలు తగులుకుని రైతు మృతి చెందారు. సుండుపల్లె మండల పరిధిలోని చిన్నగొల్ల పల్లె పంచాయతీ నాయనవారి పల్లికు చెందిన రామప్ప నాయుడు కుమారుడు గురిగింజ కుంట శివయ్య నాయుడు(40)తమ రైతు పొలాన్ని కౌలుకు తీసుకుని వేరుశనగ పంట సాగు చేశారు. అయితే అడవి జంతువులు పంటను నాశనం చేస్తుండడంతో పొలం చుట్టూ తీసిన వైర్లకు విద్యుత్ కనెక్షన్ తగిలించగా అవే కరెంటు తీగలు తగిలి కౌలు రైతు శివయ్య అక్కడికక్కడే మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న సుండుపల్లె ఏ ఈ రమేష్ బాబు తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని విద్యుత్ లైన్‌కు తగిలించిన వైర్లను తొలగించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి మృతదేహన్ని పోస్ట్ మార్టం నిమిత్తం రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## రౌడీషీటర్లకు కౌన్సిలింగ్..సీఐ



ముద్దనూరు,ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:

మండల పరిధిలోని రౌడీ షీటర్లకు ఆదివారం స్థానిక సిఐ నగేష్ బాబు జిల్లా ఎస్పీ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రానున్న ఎన్నికల దృష్ట్యా స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనవసర గొడవలకు పాల్పడి ఉన్నతమైన జీవితాలను అర్ధాంతరంగా ముగించుకోకూడదని ప్రశాంత వాతావరణంలో జీవించాలని అవగాహన కల్పించారు. ఎవరైనా అసంఘటిత కార్యక్రమాలకు పాల్పడితే అటువంటి వారిపై పోలీస్ యంత్రాంగం కఠిన చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## సమస్యల పరిష్కారానికి రెవెన్యూ క్లినిక్ - తహసీల్దార్

ప్రొద్దుటూరు క్రైం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:

ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి సంబంధించి రెవెన్యూ క్లినిక్ నిర్వహించడం జరుగుతోందని తహసీల్దారు గంగయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రెవెన్యూ క్లినిక్ సోమవారం ఉదయం 9 గంటలకు రెవెన్యూ డివిజనల్ అధికారి జమ్మలమడుగు, మరియు ప్రొద్దుటూరు తహసీల్దారు వారి యంత్రాంగం సమక్షంలో ప్రొద్దుటూరు తహసీల్దారు కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. భూ సమస్యలకు సంబంధించి తక్షణ పరిష్కారానికి ప్రత్యేకంగా రెవెన్యూ క్లినిక్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఒకే వేదికపై అధికారులు సమస్యలను పరిశీలించి మార్గదర్శనం అందించనున్నారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు/ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. సంబంధిత రికార్డులు తీసుకురావడం వలన త్వరితగతిన నిర్ణయాలు తీసుకోగలుగుతారన్నారు. రైతులు, భూ సమస్యలకు సత్వర పరిష్కారం లక్ష్యంగా రెవెన్యూ క్లినిక్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## బిజెపి కడప జిల్లా కార్యదర్శిగా కొలిశెట్టి రమణ

గోపవరం. ఫిబ్రవరి. 22. ప్రభాతవార్త.



భారతీయ జనతా పార్టీలో చేరిన కొలిశెట్టి రమణయ్య ఎన్నో సంవత్సరాలుగా పార్టీకి సేవ చేస్తూ ఎంతో మంది కార్యకర్తలకు ఆదర్శవంతంగా ఎదిగిన వ్యక్తి. బిజెపి అధిష్టానం సీనియర్ నాయకులను గుర్తించి వారికి కొన్ని కీలకమైన పదవులు ఇవ్వడం ప్రారంభించింది. దానిలో భాగంగా కొలిశెట్టి రమణయ్యను కడప జిల్లా బిజెపి కార్యదర్శిగా ఎన్నిక చేసింది. ఈ విషయంపై కొలిశెట్టి రమణయ్య స్పందిస్తూ పార్టీ ఎదుగుదల కోసం పనిచేస్తూ వచ్చాను. జిల్లా కార్యదర్శిగా ప్రకటించడం వల్ల నా పైన మరింత బాధ్యత పెరిగిందని తెలిపారు.

## విద్యార్థులు సంతోషంగా ఉంటేనే ఆరోగ్యం : ఎమ్మెల్యే



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

మదనపల్లె, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :

విద్యార్థులు సంతోషంగా, సరదాగా ఉంటేనే ఆరోగ్యం ఉంటుందని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. ప్రతి మూడవ ఆదివారం రోజు రాష్ట్ర విద్యాశాఖా మంత్రి నారాలోకేష్ హ్యాఫి సండే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా పట్టణంలోని బాలికల హాస్టల్ నందు మున్సిపల్ కమిషన్ ప్రమీల ఏర్పాటు చేసిన హ్యాఫి సండే కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. హాస్టల్ నందు విద్యార్థిని, విద్యార్థులు సెలవురోజుల్లో సంతోషంగా గడపాలన్నారు. అంతేకాకుండా క్రీడలపట్ల కూడా ఆసక్తి పెంచుకొని శారీరక దృడత్వంతో పాటు మానసిక స్థైర్యాన్ని పొందాలన్నారు. ఆనందంగా సంతోషంగా ఉంటేనే విద్యను కూడా సులభతరంగా అభ్యసించవచ్చునన్నారు. హాస్టల్ నందు విద్యార్థులకు నాణ్యమైన భోజనం కూడా ఒడ్డించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెప్మా ఆర్పీలు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వృద్ధుడికి గాయాలు

మదనపల్లెక్రైమ్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త.



మదనపల్లెలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదం ఓ వృద్ధుడు గాయపడ్డాడు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని అమ్మచెరువు మిట్ట వద్ద సుబ్రమణ్యం (65) రోడ్డు దాటుతుండగా, గుర్తు తెలియని వాహనం ఢీ కొంది. ఈ ప్రమాదంలో సుబ్రహ్మణ్యం తీవ్రంగా గాయపడ్డాడు. బాధితున్ని గమనించిన స్థానికులు వెంటనే ఓ ఆటోలో చికిత్సల కోసం స్థానిక జిల్లా ఆస్పత్రికి తరలించారు. అయితే సుబ్రమణ్యం మాట్లాడలేక పోతుండడంతో బాధితుడు స్థానికుడా.. కాదా.. అన్నది తెలియరాలేదు. సుబ్రహ్మణ్యం కు అటెండర్లు ఎవరు లేకపోవడంతో ఇక్కడే ఐసీయూలో చికిత్సలు అందిస్తున్నారు.

## గుడికి గొడుగైన కాగితపు పూలు

చౌడేపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



చూపురులను ఆకట్టుకొంటున్న కాగితపు పూల చెట్టు

గుడి చుట్టూనే కాకుండా పైకి వెళ్ళి గొడుగులా కాగితపు చెట్టు వున్న దృశ్యం “వార్త ”కంట పడింది. మండలంలోని పంచాయతీ కేంద్రం వెంగళపల్లి రామాలయానికి తీగజాతి అయిన కాగితపు పూల చెట్టు నీడనిచ్చే గొడుగులా వ్యాపించి ప్రకృతి ప్రియులను ఇట్టే ఆకర్షిస్తోంది. ఆ దారిన వెళ్ళేవారందరూ ఆలయంలో చెట్టునీడన కూర్చొని ఆశ్వాదిస్తున్నారు. వర్షాకాలంలో ఆకులతో వేసవిలో పూలతో నిండుగా వుండే విదేశీ జాతి బౌగెన్‌విల్లా అనే కాగితపు తీగజాతి చెట్టు యేడాది పొడవునా కళకళలాడుతుంటుందని గ్రామస్తులు తెలుపుతున్నారు.

## సింగిల్‌విండో ఛేర్మన్‌కు మాతృవియోగం

చౌడేపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

సింగిల్‌విండో ఛేర్మన్ పగడాల హరిప్రసాద్ రాయల్‌కు మాతృవియోగం జరిగింది. చౌడేపల్లి పరిధిలోని చిట్రెడ్డిపల్లికి చెందిన రెడ్డెమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండేది. ఈక్రమంలో వ్యాధి తీవ్రత అధికం కావడంతో ఆమె మృతి చెందింది. తేదేపా నాయకులు, ప్రముఖ పారిశ్రామిక వేత్తలు మృతురాలు రెడ్డెమ్మకు ఘన నివాళులర్పించి, హరిప్రసాద్ అతని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేసారు.

## చౌడేపల్లి ఎస్ఐగా చిన్నరెడ్డెప్ప

చౌడేపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

చౌడేపల్లి మండల ఎస్ఐగా చిన్నరెడ్డెప్ప నియమితులయ్యారు. ఆదివారం ఈ మేరకు ఆయన స్థానిక పోలీస్టేషన్‌లో పదవీబాధ్యతలు చేపట్టారు. శక్తిక్షేత్రం బోయకొండ గంగమ్మను దర్శించుకొన్నారు. ఇక్కడ పనిచేస్తున్న నాగేశ్వరరావు మదనపల్లి-2కు బదిలీ అయ్యారు. చిత్తూరు మహిళా పోలీస్టేషన్‌లో వున్న చిన్నరెడ్డెప్ప చౌడేపల్లికి నియమితులయ్యారు.

## కేతనపల్లిలో అగ్నిప్రమాదం

చౌడేపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



చూపురులను ఆకట్టుకొంటున్న కాగితపు పూల చెట్టు

అగ్నిప్రమాదం సంభవించి ఆస్థినష్టం వాటిల్లిన సంఘటన చౌడేపల్లిలో చోటు చేసుకొంది. మండలంలోని దుర్గసముద్రం పంచాయతీ గాండ్లపల్లికి చెందిన జె.నాగరాజుకు కేతనపల్లి అటవీ ప్రాంతానికి సమీపంలో మామిడి, కొబ్బరి తోట వుంది. తోటకు చుట్టూవున్న కంచెకు నిప్పంటుకోగా దాదాపు 50మామిడి, పలు కొబ్బరిచెట్లు కాలిపోయాయి. పుంగనూరు నుంచి అగ్నిమాపక సిబ్బంది తరలివచ్చి మంటలను పూర్తిగా అదుపు చేసారు. గుర్తు తెలియని వ్యక్తులు ధూమపానం సేవించి ఆర్పకుండా బీడీ ముక్కలను వేసినందున అగ్నిప్రమాదం సంభవించిందని పుంగనూరు అగ్నిమాపక అధికారి సుబ్బరాజు తెలిపారు.

## రిజర్వాయర్ల మంచి నీటిని సరఫరా

రాజంపేట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలలో శాశ్వత త్రాగునీటి సౌకర్యం లేని చోట స్థానిక రిజర్వాయర్ల మంచి నీటిని సరఫరా చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈమేరకు యుఇడిఎఫ్ 2 కింద పనులు చేపట్టేందుకు పబ్లిక్ హెల్త్ అధికారులు టెండర్లు పిలిచారు. నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేసేందుకు ,వరదనీటి కాలువలు నిర్వహించేందుకు 252. 20 కోట్ల నిధులను ప్రభుత్వం మంజూరు చేస్తుంది. అలాగే ఇదే జిల్లాలోని నాయుడుపేటలో కెపి కెనాల్ రిజర్వాయర్ నుంచి వాటర్ స్కీమ్ ఏర్పాటు చేసేందుకు 201.12 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేశారు. అదేవిధంగా హిందూపురం మున్సిపాలిటీలో వాటర్ స్కీం అభివృద్ధి చేసేందుకు 136.80 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశారు. ఇంకా కర్నూలు జిల్లాలో ఆళ్లగడ్డ మున్సిపాలిటీకి గండలేరు రిజర్వాయర్ నుంచి వాటర్ స్కీమ్, వెలుగోడు రిజర్వాయర్ నుంచి ఆత్మకూరు మున్సిపాలిటీ వాటర్ స్కీమ్ ,అలగనూరు రిజర్వాయర్ నుంచి నందికొట్కూరు మున్సిపాలిటీ వాటర్ స్కీమ్, గాజుల దిన్నె రిజర్వాయర్ నుంచి ఎమ్మిగనూరులో మంచినీటి పథకం ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం 560.19 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసింది. ఈ మేరకు నెల్లూరు కార్పొరేషన్ తో పాటు ఆయా మున్సిపాలిటీల్లో ప్యాకేజీలుగా విభజించి టెండర్లను పిలిచింది. వచ్చే నెలాఖరులోగా టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభించాలనే ఉద్దేశంతో పబ్లిక్ హెల్త్ అధికారులు ఉన్నారు.

## ఇంటర్ పరీక్షలు కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి

లక్కిరెడ్డిపల్లి: ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాలలో నేటి నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. పరీక్ష కేంద్రాలలో డస్కులు, ఫ్యాన్లు త్రాగునీరు వైద్య ఆరోగ్య సిబ్బంది అన్ని ఏర్పాటు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. విద్యార్థులకు ఇప్పటికీ హాల్ టికెట్లు అందించామని నేడు ఉదయం 8 గంటల లోపు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు. ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రంలోనికి అనుమతించబడదన్నారు. అంతేకాకుండా విద్యార్థులు గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు. ఈ పరీక్ష కేంద్రంలో 2920 మంది మొదటి, రెండవ సంవత్సరం విద్యార్థులు పరీక్షలో పాల్గొంటారని ఆయన తెలియజేసారు. ప్రతి రూములోనూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు.

## ఉచిత వైద్య శిభిరానికి విశేష స్పందన

మదనపల్లెక్రైమ్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త.

మదనపల్లెలో ఆదివారం చెన్నయ్ శంకర్ నేత్రాల వైద్యులు నిర్వహించిన ఉచిత వైద్య శిభిరానికి విశేష స్పందన లభించింది. స్థానిక బెంగుళూరు రోడ్డులోని ప్రభుత్వ జిఆర్టి హైస్కూల్లో చెన్నై కి చెందిన శంకర్ నేత్రాలయ వైద్యుల బృందం ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహించారు. ఈ శిభిరానికి పట్టణంతో పాటు, చుట్టు ప్రక్కల ప్రాంతాల నుంచి కంటి జబ్బులతో బాధపడుతున్న రోగులు సుమారు 200 మంది హాజరయ్యారు. వారందరికి డాక్టర్లు వైద్య పరీక్షలు చేసి చికిత్సలు అందించారు. వారిలో కంటి ఆపరేషన్లు అవసరం ఉన్న రోగులు117 మంది ఉన్నట్లు గుర్తించి. ఆపరేషన్లు చేయించుకోవాలని సూచించారు. అనంతరం మందులు, మాత్రలు పంపిణీ చేశారు.

## శభాష్ బసినికొండ పోస్టుమాస్టర్

### సిఎం, కేంద్రమంత్రులతో సన్మానం

మదనపల్లె, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :



సిఎంచే సన్మానిస్తున్న దృశ్యం

మదనపల్లె రూరల్ మండలం బసినికొండ బ్రాంచ్ పోస్టుమాస్టర్ నాగలతను ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్రమంత్రులు జ్యోతి రాదిత్య సింధ్యా, పెమ్మసాని చంద్రశేఖర్‌లు ఆదివారం గుంటూరులో సన్మానించారు. 2025-26 సంవత్సరానికి గానూ ఒక సాధారణ బ్రాంచ్ పోస్టాపీసు కార్యాలయంలో 6వేలకు పైగా ఎస్‌బి ఖాతాలు, 600పైగా ఆర్‌పిఎల్ అకౌంట్లను నాగలత ఓపెన్ చేయడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా పోస్టాపీసులో ఖాతాలను ఓపెన్ చేయడంలో నాగలత ద్వితీయ స్థానంలో నిలవడంతో గుంటూరు పోస్టల్‌శాఖ నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి, కేంద్రమంత్రుల చేతుల మీదుగా ఆమె సన్మానం అందుకొన్నారు. ఈ సందర్భంగా పోస్టల్ ఉన్నతాధికారులు మాట్లాడుతూ నాగలత మూడు సంవత్సరాలుగా రాష్ట్రంలోనే అకౌంట్లు ఓపెన్ చేయడంలో కీలకంగా వ్యవహరించడంతో పాటు అవార్డులు అందుకొందన్నారు. బసినికొండ పోస్టాపీసులో ఏడాదికి సుమారు రూ.2కోట్లకు పైగా ఆదాయం టర్నవర్ చేయడం, వృత్తిపట్ల ఆమెకు ఉన్న అంకితభావం స్పష్టం చేస్తోందన్నారు. అనంతరం నాగలత మాట్లాడుతూ ఉన్నతాధికారుల ప్రోత్సాహంతోనే అవార్డును సాధించానన్నారు. పోస్టల్ జిల్లా అధికారి లక్ష్మణ్ నాయక్, మదనపల్లె పోస్టల్ అసిస్టెంట్ సూపరిండెంట్ నీలమ, అమరనాథ్ అందించిన ప్రోత్సహం మరువలేనిదన్నారు.

## శ్రీ సత్యమ్మ తల్లికి కవచాలు బెంచిలు వితరణ

పీలేరు, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:

గండ బోయినపల్లి గ్రామంలో శ్రీ సత్యమ్మ తల్లి అమ్మవారికి హైదరాబాదుకు చెందిన దాసరి వెంకటేష్ వరలక్ష్మి దంపతులు, పెద్ద గుడి అమ్మవారికి కవచాలు చిన్న గుడిలో అమ్మవారికి బెంగళూరుకు చెందిన చింతకుంట వీర శివ ప్రసాద్ రెడ్డి యజ్ఞత దంపతులు కవచాలు వితరణ చేశారు. ఎర్రవాండ్లపల్లికి చెందిన డాక్టర్ కంభం సునీల్ కుమార్ రెడ్డి కంభం భాస్కర్ రెడ్డి కుమారుడు విశ్రాంత యూనివర్సిటీ ప్రొఫెసర్ వీరి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం ఆలయ కమిటీ అధ్యక్షులుపులి సత్యనారాయణ రెడ్డి కి 10 బెంచ్ లకు వితరణ చేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ అమ్మవారి మీద పూర్తి విశ్వాసం నమ్మకంతో అమ్మవారి శక్తి సామర్థ్యాలు తెలుసుకొని అమ్మవారు ఆశీస్సులు ఆశీర్వాదాలు ఉడత భక్తితో అమ్మవారికి కవచాలు వితరణ కావించడం జరిగిందని దాతలు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అధ్యక్షులు పులి సత్యనారాయణ రెడ్డి కోశాధికారి ప్రభాకర్ రెడ్డి కార్యదర్శి చక్రపాణి సర్పంచ్ గుర్రప్ప ఓబుల్ రెడ్డి అమర్నాథ్ రెడ్డి గ్రామ ప్రజలు జయరామిరెడ్డి మాజీ ఆలయ కమిటీ అధ్యక్షులు రెడ్డప్ప రెడ్డి శేఖర్ ఆలయ పూజారులు ఉత్తన్న స్వామి కృష్ణప్ప సిబ్బంది పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించండి ప్రాణాలను రక్షించుకోండి

ముద్దనూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:



ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం వలన తమ విలువైన ప్రాణాలను రక్షించుకోవచ్చునని సిఐ నగేష్ బాబు ద్విచక్ర వాహన దారులకు సూచించారు. ఆదివారం పట్టణ పరిధిలోని ఉమ్మారెడ్డి పల్లె సర్కిల్లో ద్విచక్ర వాహనాల తనిఖీ నిర్వహించి హెల్మెట్ లేని ద్విచక్ర వాహనదారులకు జరిమానా విధించినట్లు పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించి వాహనానికి సంబంధించిన అర్హత పత్రాలు తమ వద్ద ఉంచుకోవాలని సూచించారు.

## ఉయ్యాల నరసింహారెడ్డి వర్ధంతి వేడుకలు

సిద్ధవటం ఫిబ్రవరి, 22 ప్రభాతవార్త:



ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి మండలంలోని భాకరాపేట సమీపాన ఏపీఎస్పీ 11వ పోలీస్ పటాలయంలో ఆదివారం పోలీస్ కమాండ్ ఆనందరెడ్డి ఆదేశాలతో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా అసిస్టెంట్ కమాండెంట్ రాజశేఖర్ మాట్లాడుతూ కర్నూలు జిల్లా రూపనగుడి గ్రామంలో మల్లారెడ్డి, సీతమ్మ దంపతులకు ఉయ్యాలవాడ జన్మించి నంద్యాల జిల్లా, కోవెలకుంట్ల ప్రాంతానికి చెందిన పాలెగాడు, బ్రిటిష్ ఈస్ట్, కంపెనీ పాలనకు వ్యతిరేకంగా ప్రథమ స్వాతంత్ర సం గ్రామానికి పదేళ్ల ముందే తెలుగు నేలపై తిరుగుబాటు చేసిన తొలి స్వాతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీ పోలీస్ బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

## మానవతా సేవలు విస్తృతం చేయాలి



పీలేరు ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:

మానవత సంస్థ ఫిబ్రవరి 2026 నెలవారి సమీక్ష సమావేశాన్ని ఎస్ వి డీలక్స్ ఆర్య వైద్య కళ్యాణ మండపం నందు చైర్మన్ రామచంద్ర ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి శెట్టి సుబ్రహ్మణ్యం అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రాజ్ బుక్స్ సెల్లర్స్ అధినేత చంగయ్య, వస్త్ర వ్యాపారవేత్త శివ పనిష్ హాజరై సలహాలను అందజేశారు. ఈ సమీక్ష సమావేశంలో ప్రత్యేక ఆహ్వానితులు ఆర్యవైశ్య కళ్యాణ మండప అధ్యక్షులు బలస వేణుగోపాల్ ,యర్రయ్య శెట్టి,పాన్ బ్రోకర్ హరినాథ్ పాల్గొనడం జరిగింది. ఈ సమావేశంలో గత నెలలో జరిగిన కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించడం జరిగింది. ఫ్రీజర్ బాక్సు రిపేర్ చేయటంతో పాటు నూతనంగా ఏర్పాటు చేయబడిన దాతలచే బహుకరించబడిన కొత్త శీతలపెట్టే బాక్స్ వినియోగంలోకి తీసుకొచ్చారు. శీతల పెట్టిన బహుకరించిన శ్రీకాంత్‌రెడ్డి మానవత శాఖ పీలేరు తరపున ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కో చైర్మన్ ఆర్ కృష్ణమూర్తి, కన్వీనర్ పోతశెట్టి రమేష్, సభ్యులు పి .శ్రీనివాసులు రెడ్డి, లక్ష్మీ ప్రసాద్ నాయుడు, సుధాకర్ బాబు, రహత్ భాష, అక్రమ్ భాష ,గఫార్ సాహెబ్, జి వి రమణ, పెంజురి అశోక్, హరి నాథ్, యర్రయ్య శెట్టి,తదితరులు పాల్గొన్నారు.

## యన్‌డిఏ నిర్ణయంతో నక్సలిజం లొంగుబాటు

మైదుకూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:

మార్చి నెల 31 వతేది నాటికి భారతదేశంలో వామపక్ష తీవ్రవాదం పరిసమాప్తం కావాలన్న యన్.డి.ఎ (భాజపా) దృఢనిశ్చయనిర్ణయం తీసుకున్నది. నక్సలిజం, తీవ్రవాదంపై ఎన్డీఏ ప్రభుత్వం పెద్ద ఎత్తున చర్యలు చేపట్టడంతో పాటు అనేక చర్యల్లో భాగంగా లొంగుబాటు ఒకవైపు భీకర దాడులతో మరో వైపు గణపతి విదేశాలకు పారిపోవడం తో అగ్రనాయకత్వం సమూలంగా లొంగిపోయారు. దీంతో చతీష్ గడ్ రాష్ట్రంలో దరిదాపు గిరిజనులు మావోయిస్టు ఉద్యమానికి పూర్తిగా దూరంగా ఉండటంతో భారతదేశంలో వామపక్ష తీవ్రవాదం పరిసమాప్తం అయినది మైదుకూరు భాజపా సీనియర్ నేత బి.పి ప్రతాప్ రెడ్డి తెలిపారు.

## వైకాపా పతనానికి పాతర వేసింది పవన్ కళ్యాణ్



తంబళ్లపల్లె ఫిబ్రవరి 22 ప్రభాతవార్త ః

గత వైకాపా అవినీతి పాలనకు పాతర వేసి ఎన్డీఏ ప్రభుత్వానికి జనసేన నాయకుడు పవన్ కళ్యాణ్ వారిధిగా నిలిచాడని జనసేన పార్టీ ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు, ఏపీ హస్తకళ అభివృద్ధి చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్ కొనియాడారు. ఆదివారం ఆయనతో పాటు మదనపల్లి ఇంచార్జ్ రాందాస్ చౌదరి, మార్కెట్ కమిటీ చైర్మన్ జంగాల శివరాం, రాష్ట్ర చేనేత సంఘం ప్రధాన కార్యదర్శి అడపా సురేంద్ర, తంబళ్లపల్లె జనసేన ఇంచార్జ్ పోతుల సాయినాథ్ లను జనసేన మండల నాయకులు సిద్ధమల్ రెడ్డి, ఎద్దుల నరసింహుల సాంధ్యంలో వందలాది జనసైనికులతో తంబళ్లపల్లె పురవీధుల్లో భారీ ర్యాలీతో జనసేన పార్టీ, పవన్ కళ్యాణ్, కూటమి ప్రభుత్వం వర్ధిల్లాలి నినాగాలతో హోరెత్తించారు. తంబళ్లపల్లె క్రాస్ రోడ్ లో జనసేన పార్టీ జెండా అశేష జన వాహిని మధ్య హరిప్రసాద్ ఆవిష్కరించారు. అనంతరం ఎస్ ఎల్ వి కళ్యాణ మండపంలో జరిగిన బహిరంగ సభలో హరిప్రసాద్ మాట్లాడుతూ తంబళ్లపల్లె నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతానికి ఇంచార్జ్ సాయినాథ్ కు కార్యకర్తలు సహకరించాలని చెప్పడంతో హర్షద్వానాలు మిన్ను ముంటాయి. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి పథకాలు పరుగులు పెడుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జోడెద్దుల పాలన రాష్ట్ర భవిష్యత్తు కోసం అలుపెరగని కృషి చేస్తున్నట్లు కొనియాడారు. రాష్ట్రం స్వర్ణాంధ్ర వైపు పరుగులు పెడుతోందని మరో 15 ఏళ్లు కూటమి పాలన కొనసాగి రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో నిలవడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల జనసేన పార్టీ అధ్యక్షులు, కమిటీ సభ్యులు, జనసైనికులు, వీర మహిళలు, మండలంలోని నరేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు కరుణాకర్, మనోహర్, సురేష్, బి మల్లికార్జున, నరేంద్ర నాయుడు, రఘు,రవి, కిరణ్, రమేష్ నాయక్, హసన్, శ్రీధర్, టిడిపి మండల అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, జనసేన,టిడిపి, బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## నేడు ఆర్డీవో కార్యాలయంలో రెవెన్యూ క్లినిక్

బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 22 (ప్రభాత వార్త) ;

రెవెన్యూ క్లినిక్ లో భాగంగా సోమవారం బద్వేలు ఆర్డీఓ కార్యాలయములో రెవెన్యూ క్లినిక్ కార్య క్రమం నిర్వహించనున్నట్లు బద్వేలు తహశీల్దార్ ఉదయభాస్కర్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు, జిల్లా కలెక్టర్ ఆదేశాలతో బద్వేలు ఆర్డీఓ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. భూ“ సమస్యల పరి ష్కారానికి రెవెన్యూ క్లినిక్ అన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతుల భూ సమస్యల. ఈ కార్యక్రమం ద్వారా ఒకే వేదికపై నుంచి అధి కారులు సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.

## వెలగండ్ల సుబ్రహ్మణ్యం రాజుకు నివాళి

నందలూరు, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:



మండలంలోని ఎగువ కుమ్మరపల్లి గ్రామానికి చెందిన వెలగండ్ల సుబ్రహ్మణ్యం రాజు అకాల మరణం చెందగా జనసేన పార్టీ రాజంపేట పార్లమెంటు ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాస రాజు ఆయన నివాసానికి చేరుకుని పార్థివదేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి యాల్లటూరు శివరామరాజు, నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామ పంచాయతి మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, స్థానికులు, పార్టీ నాయకులు పాల్గొని మృతుడికి నివాళులు అర్పించారు.

## ఆంధ్ర రాష్ట్ర టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడుగా జే.శివకుమార్

తంబళ్లపల్లె ఫిబ్రవరి 22 ప్రభాతవార్తః



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కూల్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడుగా తంబళ్లపల్లె మోడల్ స్కూల్ ఇంగ్లీష్ టీచర్ జే.శివకుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తన ఎన్నికపై జే.శివకుమార్ మాట్లాడుతూ నాకు సహకరించిన ఉపాధ్యాయ సంఘాలకు చెందిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్తులో ఉపాధ్యాయుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి తన వంతు పూర్తి సహకారం అందిస్తానన్నారు. రాష్ట్ర స్కూల్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన జే. శివ కుమార్ ను స్పెషల్ ఆఫీసర్ అమరనాథరెడ్డి, ఎంపీడీవో బాపూజీ పట్నాయక్, ఏవో థామస్ రాజా,పాఠశాల ఎస్.ఓ హేమంత్ కుమార్, ఎంఈఓ లు త్యాగరాజు, నాగ సుబ్బరాయుడు, పాఠశాల అధ్యాపకులు, మండలంలోని ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి తర్వాత రాష్ట్ర స్థాయి ఉపాధ్యాయ సంఘ పదవి పొందడం జే.శివకుమార్ పనితీరు, అంకిత భావానికి నిదర్శనమని కొనియాడారు.

## 26 న పట్టాభిషిక్తుడైతున్న మఠాధిపతి

బ్రహ్మంగారిమఠం ఫిబ్రవరి 22 ప్రభాతవార్తః



రాష్ట్రంలోనే ప్రముఖ పుణ్యక్షేత్ర మైన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠం దేవస్థానంకు 8 వ తరం 12 వ మఠాధిపతులుగా శ్రీ వీరధర్మజ వేంకటాద్రి స్వాముల వారి పట్టాభిషేకానికి వేద పండితులు ఈ నెల 26 వ తేదీన పట్టాభిషిక్తుడు అవుతున్న సందర్భంగా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని దేవస్థాన మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి, మఠాధిపతి చిన్న తమ్ముడు దత్తాత్రేయ స్వామి, బావమరిది పి పిఎన్ ప్రసాద్ పేర్కొన్నారు. 12వ మఠాధిపతుల పట్టాభిషేకం మహోత్సవాలు ఈ నెల 24 నుండి 26 వరకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు భక్త జన సందోహం మధ్య జరుగుతాయన్నారు. 26 వ తేదీ గురువారం సాయంత్రం 5.30 గంటలకు శ్రీశ్రీశ్రీ వీరధర్మజ వేంకటాద్రి స్వాములవారు సింహాసనంపై ఆసీనులై వేదపండితుల ద్వారా మేళా తాళాల మధ్య అంగ రంగ వైభవంగా పట్టాభిషేకం స్వీకరించనున్నట్లు మేనేజర్ తెలిపారు.

## టాలెంట్ టెస్టులో శాంతినికేతన్ విద్యార్థుల హవా

మైదుకూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:



నియోజకవర్గ స్థాయిలో ఆదివారం ఖాజీపేటలో నిర్వహించిన రెయిన్‌బో మెగా టాలెంట్ టెస్టుళిలో నియోజకవర్గ స్థాయిలో పదో తరగతి విద్యార్థులు పాల్గొనగా శాంతి నికేతన్ పాఠశాల,మైదుకూరు విద్యార్థులు వరుసగా మొదటి బహుమతి ఎల్.ధనుష్ కుమార్ రెడ్డి (20,000),రెండవ బహుమతిఆర్. నీరజా రెడ్డి(15,000),మూడవ బహుమతి టి.ఇంద్ర నీల్ కుమార్ (10,000) సాధించారు. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థులను, వారిని పోత్సహించిన ఉపాధ్యాయులను పాఠశాల నిర్వాహకులు జి.మదన్ మోహన్ రెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.కోటేశ్వరరావు అభినందించారు.

## కుర్రామణి యాదవ్‌కు సత్కారం

నందలూరు ఫిబ్రవరి 22 : ప్రభాతవార్త:



నందలూరు వాకర్స్ క్లబ్ ద్వారా చేస్తున్న సేవలకు వాకర్స్ క్లబ్ చైర్మన్ మన్నెం రామ్మోహన్, కుర్ర మణి యాదవ్, మోడపోతుల రాములను వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ రవి రాజు రాజంపేట శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్ నందు జరిగిన మెగా మెడికల్ క్యాంపు నందు ఆదివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వాకర్స్ క్లబ్ చైర్ పర్సన్ మన్నెం.రామమోహన్ మాట్లాడుతూ నందలూరు వాకర్స్ క్లబ్ మిత్రులందరి సహకారంతో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని రాబోయే రోజుల్లో కూడా ప్రజలకు మరి మంచి కార్యక్రమాలను నిర్వహించడానికి కృత నిశ్చయంతో ఉన్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొండూరు శరత్ కుమార్ రాజు, కోనేటి రవిరాజు, మునికృష్ణయాదవ్, మోహన్, నాజర్, అబ్దుల్లా పాల్గొన్నారు.

## నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

పీలేరు, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:

నేటి నుంచి జరుగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలకు సర్వం సిద్ధం చేసినట్లు చీఫ్ సూపరింటిండెంట్ బాలకృష్ణ తెలిపారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పీలేరు పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, బాలికల జూనియర్ కళాశాల, అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలలో మూడు సెంటర్లలో 1087 విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. పరీక్షలు ఉదయం 9 నుంచి 12 గంటల వరకు జరుగుతాయని, విద్యార్థులు ఉదయం 8.30 గంటలకు హాజరు కావాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని చెప్పారు. పరీక్షలు సీసీ కెమెరా నిఘా విభాగంలో జరుగుతాయన్నారు.

## ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య

లక్కిరెడ్డిపల్లి: ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



మండలంలోని కస్తూరి రాజుగారిపల్లి పంచాయతీలోని దేవలంపల్లికి చెందిన అరుణ (25) అనే వివాహిత మహిళ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై గోల్కొండ శోభ తెలిపారు. పోలీస్ వివరాలు మేరకు మృతురాలు అరుణకు 4 నెలల క్రితం చిన్నమండెం మండలంలోని వల్లూరు గ్రామానికి ఇచ్చి వివాహం చేశారు. అయితే భార్యాభర్తల మధ్య విభేదాలు రావడంతో ఇద్దరు విడిపోయి భార్యాభర్తలు దూరంగా ఉండటంతో ఊరిలో వారు ఏదో అనుకుంటారని మనస్థాపంతో ఆదివారం ఇంట్లో ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్.ఐ.తెలిపారు. ఈ మేరకు మృతురాలను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్సై శోభ తెలిపారు.

# నేటి యువతరానికి ఆదర్శనీయులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి

**కడప, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :**

ఆంగ్లేయుల పాలనపై మొదటి తిరుగుబాటు బావుటా ఎగురవేసిన తొలితరం స్వాతంత్ర్య వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి నేటి యువతరానికి స్ఫూర్తిదాయకం అని స్టెప్ సీఈవో జోయల్ విజయ్ కుమార్, టూరిజం అధికారి సురేష్ కుమార్‌లు సంయుక్తంగా పేర్కొన్నారు. ఆదివారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో టూరిజం స్టెప్ శాఖల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి సభా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా స్టెప్ సీఈవో జోయల్ విజయ్ కుమార్, టూరిజం అధికారి సురేష్ కుమార్‌లు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జీవితంలోని పలు అంశాలను వివరించారు. తన ప్రజల స్వేచ్ఛా జీవనాన్ని కోరుతూ బ్రిటిష్ పాలనను అంతమొందించేందుకు తన ప్రాణాలను త్యాగం చేసిన దేశభక్తుడు, తొలితరం స్వాతంత్ర్య సమరయోధులు అయిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి నేటి యువతరానికి ఆదర్శనీయం అన్నారు. నేటి యువతరానికి ఆదర్శ మూర్తి, ప్రాతః స్మరణీయుడు అయిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 24.11.1806లో ఆంధ్ర ప్రదేశ్‌లోని కర్నూలు జిల్లా ఉయ్యాలవాడ మండలం, రూపనగుడి గ్రామంలో జన్మించారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 1847 ఫిబ్రవరి 22న బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి, వీరమరణం పొందిన స్వాతంత్ర్య సమరయోధుడు. ఆయన కర్నూలు జిల్లాలోని ఉయ్యాలవాడ గ్రామానికి పాలెగాడు. నరసింహారెడ్డి తనకు రావలసిన భరణాన్ని ఇవ్వకపోవడంతో బ్రిటిష్ ప్రభుత్వంపై తిరుగుబాటు చేసి, అనేక పోరాటాలు చేశాడు. 1846 అక్టోబర్ 6న బ్రిటిష్ సైన్యం ఆయనను పట్టుకుని, 1847 ఫిబ్రవరి 22న ఉరి తీశారు. నరసింహారెడ్డి మరణానంతరం 100 సంవత్సరాలకు అంటే 1947 ఆగష్టు 15 వ తేదీన మన దేశానికి స్వాతంత్రం లభించింది. భారతీయులు స్వతంత్రులు, స్వేచ్ఛాజీవులు, శాంత స్వభావులు, సంస్కారవంతులు, ధైర్యశాలులు త్యాగమూర్తులు అయితే బానిసలు కారు, భారతీయులు అన్యాయాలను సహించరు అని చెప్పడానికి ప్రత్యక్ష సాక్ష్యం ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి అన్నారు. భారతీయులు విప్లవ వీరులు, తత్వవేత్తలు, దేశభక్తి గలవారని, ఇచ్చిన మాటకు కట్టుబడేవారు అనడానికి ఆయన నిలువెత్తు నిదర్శనం అని వారు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.



## జిల్లా పార్టీ కార్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన

**బద్వేలు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**

కడప నగరంలో తెలుగుదేశం పార్టీ జిల్లా పార్టీ కార్యాలయ నిర్మాణానికి సంబంధించిన శంకుస్థాపన కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షుడు భూపేష్ రెడ్డి, ఎమ్మెల్యే పుత్ర చైతన్య, విజయమ్మల చేతులమీదుగా నూతన జిల్లా పార్టీ కార్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి ఈ కార్యాలయం కేంద్రంగా నిలుస్తుందని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమానికి జిల్లాలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై శంకుస్థాపనను విజయవంతం చేశారు.



## లక్ష్మీపాలెంలో శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి
## బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రాల ఆవిష్కరణ

**బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**

బద్వేల్ మండలంలోని లక్ష్మీపాలెం గ్రామంలో వెలసిన వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రాల ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు మొగదలై భరద్వాజ్ స్వామి, ఆలయ చైర్మన్ చాటకుండు సత్య సంజీవ కుమార్, దేవాదాయ శాఖ ఈవో రామలింగారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దల చేతుల మీదుగా ఆహ్వాన పత్రాలు ఆవిష్కరించబడ్డాయి. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీ నుంచి మార్చి 8వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతిరోజు ఉదయం, రాత్రి గ్రామ మాడవీధుల్లో శ్రీదేవి, భూదేవి సమేతంగా స్వామివారి గ్రామోత్సవాలు జరుగుతాయని చెప్పారు. రాత్రివేళ సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. మార్చి 3న ఉదయం మోహిని అలంకారం, రాత్రి గరుడోత్సవం, 4న స్వామివారి కళ్యాణోత్సవం, అన్నదానం, సంగీత విభావరి మరియు ఏనుగు వాహనంపై ఉత్సవం జరుగుతాయి. 5న దాతల సహకారంతో రూ.1.5 కోట్ల వ్యయంతో నూతనంగా తయారుచేసిన రథంపై రథోత్సవం నిర్వహించనున్నారు. 6న స్వామివారి పుష్కరిణిలో రంగురంగుల దీపాలంకరణల మధ్య తొలిసారిగా తెప్పోత్సవం జరగనుంది. మార్చి 8న పూలంగి సేవతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ అధికారులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, గ్రామ పెద్దలు, దేవాదాయ శాఖ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



## బోయకొండ గంగమ్మ విగ్రహ ప్రతిష్ట

**చౌడేపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త**



మండలంలోని గడ్డంవారిపల్లి పంచాయతీ బత్తలాపురంలో బోయకొండ గంగమ్మ విగ్రహ ప్రతిష్టను శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేద పండితుల ఆధ్వర్యంలో అమ్మవారి ప్రతిష్ట, గణపతి, నవగ్రహపూజ, నేత్రోమీలన, బింబశుద్ధి, హోమము పూర్ణాహుతి అనంతరం గంగమ్మకు పంచాయుత అభిషేకంగావించారు. గ్రామస్తుల సమక్షంలో తీర్థ ప్రసాద వినియోగం, అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పూజాధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## చంద్రబాబు పాలన చూసి ఓర్వలేకనే జగన్ కుట్ర రాజకీయాలు

**రాజంపేట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త**

చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం చూసి ఓర్వలేకనే వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి, ఆ పార్టీ నేతలు డైవర్షన్ పాలిటిక్స్ తో ప్రజలనుతప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారని టిడిపి అసెంబ్లీ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు పేర్కొన్నారు. ఈ విషయంలో ప్రజలను చైతన్యవంతం చేసి వైసిపి డ్రామాలనుతిప్పికొట్టేలా తెలుగుదేశం పార్టీ శ్రేణులు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఆదివారం వీరబల్లి మండలం దిగువరాచపల్లెలో తెలుగుదేశం పార్టీ ఏర్పాటుచేసిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం సుదీర్ఘకాలం అధికారంలో ఉంటుందని, అప్పుడే పేదల ఆర్థిక ఉన్నతితోపాటు, రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయాలని, కార్యకర్తలే పార్టీకి పునాదులని పేర్కొన్నారు. అంతేకాకుండా ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కారానికి కృషి చేయాలని చమర్తి సూచించారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు సమిష్టిగా పనిచేయాలని చమర్తి జగన్ మోహన్ రాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




దిగువరాచపల్లి గ్రామ సభలో మాట్లాడుతున్న జగన్మోహన్ రాజు

## భక్తులతో కిక్కిరిసిన గంగమ్మ జాతర



**లక్కిరెడ్డిపల్లి: ఫిబ్రవరి 22 ప్రభాత వార్త**

మండలంలోని అనంతపురం గ్రామంలో వెలిసిన గంగమ్మ తల్లి జాతరలో ఆదివారం భక్తులతో కిక్కిరిసింది. జాతర ముగిసిన మొదటి ఆదివారం భక్తులు లక్షల సంఖ్యలో జాతరకు చేరుకొని అమ్మవారికి ముడుపులు, మొక్కుబడులు చెల్లించారు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు క్యూ లైన్లు కిక్కిరిశాయి. దాదాపు లక్ష మంది పైగా అమ్మవారిని దర్శించుకున్నారు. గంగమ్మ జాతరలో అమ్మవారిని అలంకరించిన అలంకారంతోనే ఈ ఆదివారం భక్తులకు దర్శనం ఇచ్చింది. ఆలయ ఈవో శ్రీనివాసులు, ఆలయ చైర్మెన్ వెంకటేశ్వర్లు ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చలవ పందిళ్లు త్రాగునీరు ఏర్పాటు చేశారు. జాతరలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా సీఐ కృష్ణంరాజు నాయక్, ఎస్సై గోల్కొండ శోభ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. జాతరకు వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందచేశారు.

# కరుణించమ్మా.. పోలేరమ్మా...

**- అంగరంగ వైభవంగా శెట్టివారిపల్లె పోలేరమ్మ తిరుణాల - అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

**గాలివీడు, ఫిబ్రవరి 22(ప్రభాతవార్త):**

మండల కేంద్రంలోని శెట్టివారిపల్లెలో వెలసిన శ్రీ పోలేరమ్మ ఆలయం తిరుణాల మహోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. కోరిన కోర్కెలు తీరుస్తూ కొలిచిన వారికి కొంగుబంగారంగా నిలుస్తున్న అమ్మవారిని కరుణించమ్మా... పోలేరమ్మా.. అంటూ భక్తులు భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. దేవాలయ పరిసరాలను విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించగా అమ్మవారి మూలవిరాట్‌మూర్తిని ప్రత్యేక పుష్పాలు, నిమ్మకాయల దండలతో విశేష పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు:** తిరునాల సందర్భంగా గ్రామీణ సాంప్రదాయాలను ప్రతిబింబించేలా కోలాటాలు, విద్యుత్ కాంతులతోమెరిసిన చాందినీబండ్లు, గ్రామోత్సవ ఊరేగింపులు, ఆర్కెస్ట్రా, నృత్య ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకున్నాయి. జాయింట్ వీల్స్, కృత్రిమ స్విమ్మింగ్ పూల్స్ వంటి వినోద కార్యక్రమాల్లో చిన్నారులు సందడి చేశారు.

**బోనాల రూపంలో మొక్కులు:** మహిళలు కొత్త మట్టి కుండల్లో బెల్లం, పాలు, బియ్యంతో నైవేద్యం సిద్ధం చేసి పసుపు, కుంకుమ, వేపమండలతో అలంకరించిన బోనాలను తలపై పెట్టుకుని డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి చీరా సారె సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

**ప్రత్యేక ఆకర్షణగా పెద్దగొడుగు స్వామి:** తూముకుంట గ్రామంలోవెలసిన శ్రీ వీరమల్లేశ్వర స్వామి ఆలయం ప్రతిరూపమైన పెద్దగొడుగు స్వామి తిరుణాలలో





ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఛత్రం రూపంలో శివస్వరూపంగా దర్శనమిచ్చిన స్వామిని చూసి భక్తులు భక్తిపారవశ్యానికి లోనయ్యారు.

**అన్నదాన శిబిరాలు:**

భక్తులు సౌకర్యార్థం పలుచోట్ల అన్నదాన శిబిరాలు ఏర్పాటు చేశారు. ఉదయం నుంచి రాత్రి వరకు పోలేరమ్మ, ఆంజనేయస్వామి ఆలయాల పరిధిలో భక్తులకు అన్నప్రసాదాలు వితరణ చేశారు. మొత్తం మీద శెట్టివారిపల్లె పోలేరమ్మ తిరుణాల భక్తి, భక్తుల సందడి, సాంస్కృతిక వైభవంతో ఘనంగా నిర్వహించబడింది.

## ప్రమాదం జరగకుండా
## రక్షణ గోడ నిర్మాణానికి చర్యలు చేపట్టాలి



**మైదుకూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:**

మైదుకూరు పట్టణ నంద్యాల రోడ్డులోని కెసి కాలవపై ప్రమాదకరంగా ఉన్న రక్షణ గోడ నిర్మానానికి చర్యలు చేపట్టాలని ఆర్అండ్‌బి జె.ఈ రామకృష్ణారెడ్డికి రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఏవి రమణ తెలపడంతో ఆ ప్రాంతాన్ని పరిశీలించి వివరించడం జరిగింది. మైదుకూరు నాలుగు రోడ్ల కూడలి నుండి నంద్యాల రోడ్డులోని బైపాస్ వరకు రాత్రిపూట చీకటి లేకుండా రహదారి వెంట లైటింగ్ సమస్య పరిష్కరించాలని మైదుకూరు మున్సిపల్ కమిషనర్ రంగస్వామిని కూడా కోరినట్టు తెలిపారు. అంతేకాకుండా మైదుకూరు పట్టణ మున్సిపాలిటీ ప్రకటించినప్పటికీ అభివృద్ధిలో ముందడుగు, ప్రజలకు తగ్గ అవసరాలు, ప్రధాన కాలువలపై ఆక్రమణలు, మురికి కాలువల శుభ్రత, తాగునీటి వసతులు, ప్రధాన రహదారుల వెంట అనేక చోట్ల లైటింగ్, పట్టణ ప్రజలకు ఆహ్వాకరమైన విశ్రాంతి సదుపాయం, పట్టణ ప్రజలకు తగ్గట్టు పట్టణ ప్రణాళికలు, మాంసాహారక షాపులు సైడ్ కాలువలపై వ్యాపారాలు, ప్రజల ఆరోగ్యంపై దృష్టి సాధించడం అనేక వసతులు సమస్యలపై చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు. స్థానిక నాయకులు నియోజకవర్గం శాసనసభ్యులు వీటిపై ఇంకా దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ఉయ్యాలవాడ నరసింహారెడ్డి యువతకు ఓ స్ఫూర్తి
### జిల్లా రెవెన్యూ అధికారి మదుసూదన్‌రావు



నివాళులర్పిస్తున్న దృశ్యం

**మదనపల్లె, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :**

బ్రిటీష్ వ్యతిరేక తొలిసాయుధ పోరాట యోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జీవితం యువతకు ఓ స్ఫూర్తిదాయకమని జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్‌రావు తెలిపారు. ఆదివారం జిల్లా కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో యువజన సర్వీసుల శాఖ, జిల్లా పర్యాటక శాఖ వారి సంయుక్త ఆధ్వర్యంలో బ్రిటీష్ వలసపాలనకు వ్యతిరేకంగా జరిగిన ప్రజా తిరుగుబాటుకు నాయకత్వం వహించిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతిని ఘనంగాన నిర్వహించారు. జిల్లా రెవెన్యూ అధికారి ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటీష్‌పాలనకు వ్యతిరేకంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కర్నూల్ ప్రాంతంలో సాయుధ పోరాటాలు ప్రారంభించి స్వాతంత్ర్య సంగ్రామానికి నాంధి పలికిన తొలి వీరులులో ఆయన ఒకరు అన్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహోన్నత వ్యక్తిగా ఆయన చరిత్రలో స్థిరస్థాయిగా నిలిచారని ఆయన పేర్కొన్నారు. ఆయన ధైర్యసాహసాలు, దేశభక్తిభావం నేటి తరాలకు ఆదర్శంగా నిలుస్తాయన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఇటువంటి మహనీయుల వర్ధంతి, జయంతి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వారి స్ఫూర్తిని విస్తరింపచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటకశాఖ అధికారి నాగభూషణం, యువజన సర్వీసులశాఖ మేనేజర్ సుబ్బారావు, కరస్పాండెంట్ క్రిష్ణారెడ్డి, డైరెక్టర్ భావన, నారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆలయానికి తోట పనిముట్లు అందజేత

**పులివెందుల, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :**



పులివెందులలో పురాతనమైన శ్రీ రంగనాథ స్వామి వారి ఆలయానికి డాక్టర్ ఆర్ఎస్ఎస్ రీసెర్చ్ ఫౌండేషన్ చైర్మన్, ఇండిపెండెంట్ సైంటిస్ట్ డాక్టర్ రామిశెట్టి శివశంకర్, సరస్వతీ దంపతులు దాదాపు 15 వేల రూపాయల విలువగల తోట పనిముట్లను ఆదివారం ఆలయానికి అందజేశారు. శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో ఆదివారం ఉదయం నిర్వహించిన ఒక కార్యక్రమంలో వీటిని ఆలయ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి, ఈవో కె.వి.రమణ లకు ఆయన అందజేశారు. గతంలో కూడా ఆయన ఆలయానికి సంబంధించి పరిశుభ్రత కార్యక్రమాల్లో దాదాపుగా అవసరమైన పురుగుమందులను పరిశుభ్రం చేసేందుకు అవసరమైన నిధులను సమకూర్చారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్ఎస్ఎస్ దంపతులకు ఆలయ చైర్మన్, ఈవోలు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహింపచేశారు. ఈ కార్యక్రమాల్లో శ్రీ రంగనాథ స్వామి ఆలయం శాశ్వత ఉభయదారుల ప్రతినిధులు, గుప్తా మెడికల్ స్టోర్ యజమాని మేడం దినేష్ కుమార్, శ్రీ రంగనాథ ట్రస్ట్ సీఈఓ అల్లం రంగనాయకులు రాయల్, ట్రస్ట్ సభ్యులు ఆలమూరు రమేష్, శ్రీ సాయి చైతన్య గ్రూప్ ఆఫ్ కాలేజెస్ కరస్పాండెంట్ అరవీటి నారాయణరెడ్డి, ఆలయ సిబ్బంది ఆలయ ప్రధాన అర్చకులు సోమేపల్లి కృష్ణరాజ్ శర్మ, పురుషోత్తం, డాక్టర్ ఆర్ఎస్ఎస్ రీసెర్చ్ ఫౌండేషన్ ప్రతినిధులు ప్రణీత రాయలు, నిఖిల్, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## రూ 7.5 లక్షలతో డ్రైనేజీ నిర్మాణ పనులు



పరిసరాలను జెసిబితో శుభ్రతను పరిశీలిస్తున్న డీఎం

**పీలేరు ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:**

స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో శాశ్వత ప్రాతిపదికన రూ.7.5 లక్షలతో డ్రైనేజీ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు డీఎం ఎస్.ఎం.డి. రోషన్ అన్నారు. ఆదివారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో ఉన్న ఖాళీ స్థలాల్లో జేసీబీ సాయంతో ముళ్ల పొదలు తొలగించి శుభ్రం చేపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక బస్టాండ్ ఆవరణలో ఖాళీగా ఉన్న ఒక ఎకరా స్థలం (ఓఎన్ )పద్ధతిలో 15 సంవత్సరాలకు అద్దెకు ఇవ్వనున్నట్లు తెలిపారు. రూ. 45 లక్షలతో నూతన మరుగుదొడ్ల నిర్మాణం కూడా పూర్తైనట్లు చెప్పారు. త్వరలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రయాణీకుల సౌకర్యార్థం మరుగుదొడ్లు ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. ఆర్టీసీలో ఖాళీ స్థలాలు అద్దెకు ఇస్తామని, ఆసక్తిగల వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బస్టేషన్ మేనేజర్ బాబునాయక్ పాల్గొన్నారు.

## జ్ఞాన సమృద్ధి పెంపొందించడమే ధనిక్ భారత్ లక్ష్యం



**బద్వేలు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**

బద్వేల్ పట్టణంలోని ఫాతిమా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 8, 9, 10వ తరగతి విద్యార్థుల కోసం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రత్నం, సృజన్ పాఠశాలల విద్యార్థులు కూడా పాల్గొన్నారు. సదస్సుకు 'ధనిక్ భారత్' విద్యాసంస్థల డైరెక్టర్ బాలలత ఐఏఎస్, డైరెక్టర్ విక్రమ్ అజయ్ బాబు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. దేశాభివృద్ధిలో విద్య ప్రధాన పాత్ర పోషిస్తుందని, జ్ఞాన సమృద్ధితో కూడిన సమాజ నిర్మాణమే తమ లక్ష్యమని తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఇంటర్మీడియట్ విద్యను మరింత బలోపేతం చేయడానికి తమ సంస్థ కృషి చేస్తుందని వెల్లడించారు. 'ధనిక్ భారత్' అనేది కేవలం ఆర్థిక అభివృద్ధి మాత్రమే కాకుండా, విలువలతో కూడిన విద్య, సాంకేతిక నైపుణ్యాలు, సమగ్ర వ్యక్తిత్వ వికాసం, బాధ్యతాయుత పౌరుల తయారీని లక్ష్యంగా పెట్టుకున్నదని స్పష్టం చేశారు. విద్యార్థి కేంద్రిత బోధన విధానాలతో భవిష్యత్ నాయకులను తీర్చిదిద్దడమే తమ సంకల్పమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ధనిక్ భారత్ చైర్మన్లు కందిమల్ల సాంబశివరావు, సలీం, రత్నం ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ తలారి రత్నం, సుజన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ శ్రీనివాసులురెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



పూజల్లో పాల్గొన్న దృశ్యం

**మదనపల్లె, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :**

పట్టణ సమీపంలోని అనపగుట్ట శ్రీవారినగర్‌లో ఆదివారం శ్రీ సంతాన వెంకటేశ్వరస్వామి దేవస్థానం పునర్‌నిర్మాణానికి శంకుస్థాపన వైభవంగా నిర్వహించారు. సుదర్శనసేవ, శ్రీవారినగర్ వాసులు ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణానికి పూజలు నిర్వహించారు. హోమం, కలశస్థాపన వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ పునర్‌నిర్మాణ కార్యక్రమానికి హాజరైన భక్తులకు పెద్దఎత్తున్న అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ నిర్మాణానికి దాతలు సహకరించాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే శ్రీవారినగర్‌లో శ్రీ అభయలక్ష్మీనరసింహస్వామి, గోవర్ధన్‌గిరి శ్రీక్రిష్ణఆలయం, బోయకొండ గంగమ్మ తల్లి ఆలయాలు ఉన్నాయి. శ్రీ సంతాన వెంకటేశ్వరస్వామి దేవస్థానం పునర్‌నిర్మాణ పనులు పూర్తి అయితే ఈ ప్రాంతం ఆలయాలకు నిలయంగా ఉంటుంది. ఈ ప్రాంతంలో ఆధ్యాత్మికత ఉట్టిపడుతోంది.

## చెక్కులు పంపిణీ పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే

**కలసపాడు, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:**

మండల గ్రామంలోని లింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ముగ్గురికి ఆదివారం బద్వేల్‌లో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ చెక్కుల అందజేశారు. వివరాలలోకి వెళితే సందింటి సుబ్బమ్మకు 45 వేల రూపాయలు, పాత కుంట బాల వెంకట్ రెడ్డికు 24 వేల రూపాయలు, శకునాల రాజేశ్వరి రూ. 81,500 తెల్లపాడు గ్రామానికి ఆమెకు అందజేశారు. ఈ చెక్కును అప్పర్సగిలేరు సంధింటి పట్టాభి రెడ్డి టీడీపీ నాయకుడు రోసి రెడ్డి చేతుల మీదుగా, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ అందజేశారు. ఈ కార్యక్రమానికి టిడిపి నాయకులు గురయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి

**ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త**

తొలి స్వాతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతిని పొద్దుటూరులో రేనాటి సూర్యచంద్రుల సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక కొర్రపాడు రోడ్‌లోని ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రేనాటి సూర్యచంద్రుల సేవా సంఘం అధ్యక్షుడు డాక్టర్ వైవీ స్వరూప్ కుమార్ రెడ్డి డాక్టర్ నాగదస్తగిరి రెడ్డిలు మాట్లాడుతూ విప్లవ వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి దేశం కోసం చేసిన త్యాగం మరువలేనిదని, బ్రిటిష్ సైన్యాన్ని ఎదిరించి సాయిధ పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి అని, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ధైర్యం, త్యాగం నేటి యువతకు స్ఫూర్తినిస్తుందని, దేశం కోసం ప్రాణాలను అర్పించగల సాహసం, సమాజం పట్ల కర్తవ్యం బద్ధతను ఆయన జీవితం మనకు నేర్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు డాక్టర్ టిడి వరుణ్ కుమార్‌రెడ్డి, మాజీ టిటిడి బోర్డు మెంబర్ మారుతి ప్రసాద్, జింకా, సుబ్రహ్మణ్యం, భాస్కరరావు, ఆకేపాటి శంకర్‌రెడ్డి, నాగేంద్ర రెడ్డి, జి.నారాయణ రెడ్డి, రామ గోవిందరెడ్డి, రామలింగారెడ్డి, జనార్దన్ రెడ్డి, నరసింహారెడ్డి, ముడివేముల కొండారెడ్డి, పద్మా వీరన్న, గురు మోహన్ రెడ్డి, కోట ఓబుల్‌రెడ్డి, అట్లా నరసింహారెడ్డి, గజ్జల వెంకటేశ్వర్‌రెడ్డి, శివారెడ్డి, రామకృష్ణారెడ్డి, ఏరువ లక్ష్మిరెడ్డి, ఎడవల్లి రమణయ్య, తదితరులు పాల్గొన్నారు



## వైభవంగా కరగా మహోత్సవం

**రామసముద్రం ఫిబ్రవరి 22 ప్రభాతవార్త**



మండలపరిధిలోని కర్ణాటక భార్డర్ నందు ఆవని గ్రామం లో వేళ్ళ ఏళ్ల నాటి చరిత్ర గల రామలింగేశ్వర బ్రహ్మో త్సవాలు సందర్భంగా ఆదివారం అత్యంత వైభవంగా కరగా మరియు పుష్ప పల్లకీలపై దేవ దేవతలు పుర వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ కరగా మహోత్సవాన్ని రంగరాజు వారి కుమారులు సుబ్బరాజు, విఠల్ రాజు, గోవిందరాజు, చంద్రరాజు వీరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, పుష్ప పల్లకీలను పలు రకాల పుష్పాల తో అలంకరణ చేశారు. పూర్వధుల్లో దేవ దేవతలకు మహిళలు హారతులు పట్టి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు రాత్రి సాంస్కృతిక కార్యక్రమం లో భాగంగా జబర్దస్త్ టీం ఆటలు పాటలతో ఆలపించారు ఈ వేడుకలు తిలకించడానికి ఏపీ, తమిళనాడు నుండి తరలివచ్చారు. ఈ ఉత్సవాలకు మండలం నుంచి విచ్చేసిన వారికి ఆవణి గ్రామ పంచాయతీ అధ్యక్షులు విజయ్ కుమార్ విందు ఏర్పాటు చేశారు.

## విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో మోర్యరెడ్డి..

**రాయచోటి ఫిబ్రవరి 22 ప్రభాతవార్త**

చిన్నమండెం మండల కేంద్రంలో బస్టాండు సమీపంలో వెలసిన శ్రీ శ్రీ ఆంజనేయస్వామి ఆలయం నందు ఆదివారం నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి మేనల్లుడు టీడీపీ యువ నాయకుడు మోర్యా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు ఘన సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు మండల గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు మరియు ఆలయ అర్చకులు ధర్మకర్తలు పాల్గొన్నారు.

